చేతకాని తండ్రికి కొడుకుగా పుట్టినందుకు ఆ పసివాడు అనుభవించిన శిక్ష?

ఆర్. పద్మజా చౌదరి కథ

# ది పార్క్

నా గదిలో కూర్చుని కిటికీ తీస్తే చాలు. మా కాలనీ పార్కు కనుపిస్తుంది.

పచ్చటి చెట్లు అనంతమైన ఆకాశాన్ని కొంగులా కప్పుకుని వన దేవతకు స్వాగతం చెప్పున... గుండెలనిండా పూలను ఫలాలనూ పండించి యెదురుచూస్తూ...

ఆ దృశ్యాన్ని యెంత చూసినా నాకు తనివి తీరదు. సూర్యుడు లేత కిరణాలూ భూమాతను స్పర్శించక ముందు నేను నిద్రలేస్తాను. అప్పటి నుండి రాత్రి పది, పదకొండు వరకూ బోలెడంత సమయం. మధ్యలో మాగన్నుగా నిద్ర పట్టినా చాలా తక్కువ కాలం.

డెబ్బయి సంవత్సరాల కాలాన్ని లాల్చీ జేబులో దాచుకున్న వాణ్ని. నాకు కాలం ఆలశ్యంగా దొర్లుతున్నట్లుంటుంది. నాకే కాదు నాలా పనిపాటా లేని యెవరికైనా అంతే.

కొంపలు మునిగిపోతున్నట్లు సూర్యుడికన్నా ముందే నిద్రలేవడం, లేచిన దగ్గిరనుండీ కాఫీకోసం అర్రులు చాచడం. పేపరు, పార్కు.

అయితే వీటన్నిటిలోనూ నా సమయాన్ని యెక్కువ తీసుకునేది పార్కు. అంత మాత్రానికే నేను రోజూ వెళ్ళి ఆ పార్కులో కాలక్షేపం చేస్తాననుకోకండి. ముందే చెప్పాను. నా గది కిటికీ తెరిస్తే చాలు. అది నా గదిలో వున్న ఫీలింగ్.

పార్కులోకెళ్ళి కూర్చున్నదానికన్నా ఇంట్లో నుండి చూస్తుంటే ఇంకా క్లియర్‌గా వుంటుంది. పార్కులో ఒక వైపు కూర్చుంటే మరో వైపు జరిగే తతంగం



తెలియదు. అలా కూర్చొని వచ్చే పోయే వాళ్ళను పరిశీలనగా గమనించడం సభ్యత కాదు. ఇక్కడైతే మనం గమనిస్తున్న విషయం యెవ్వరూ గమనించరు.

ఒక్క మా ఆవిడ తప్ప.

“ఛీ దొంగ బుద్ధులూ మీరును”

అంటుంది అప్పుడప్పుడు.

ఆమె అలా అనగానే నేను

వెనక్కి చూస్తాను. అంతవరకు దూరం నుండి ఆదిక్కున మూలగావున్న పాదలమాటున కూర్చున్న ప్రేమికుల్ని దీక్షగా గమనించే నేను "యేమిటి?" అంటాను.

మా ఆవిడ అప్పుడు మూతి మూడొంకర్లు త్రిప్పి "ఉన్నమాటే అన్నాను" అంటుంది.

"ఉన్న మాటే యేమిటో?"

"ఆ కుర్రాళ్ళను చూసే బుద్దేమిటి? దొంగబుద్ధి కాక"

నాకు నవ్వొస్తుంది. నేను నవ్వితే ఆవిడకు కోపం వస్తుంది. ఆవిడ కెంత కోపం వస్తే నా కంత వినోదం.

అందుకని గట్టిగా నవ్వేస్తాను.

ఆవిడ వుడుక్కుంటుంది.

"వాళ్లే సంబడం నవ్వడానికైనా కారణం వుండాలి."

"ఆ కుర్రాళ్ళెవరో నువ్వు చూపించేదాకా నాకు తెలియదు. నేనా పొన్న చెట్టుకేసి చూస్తున్నాను"

"ఆకులెన్నున్నాయో లెక్కపెట్టకపోయారు వోడి పోయిన వుక్రోషం."

"ఆ పని చేయను నువ్వెలాగూ వున్నావు కదా అని..."

ఆవిడ ఇక నా మాట వినిపించుకోకుండా విసవిసా వెళ్ళిపోతుంది. కాసేంత కోపంపాలు అధికం వున్నప్పుడు అలా వూరికే పార్కులోకి గుడ్లు చించుకునేలా చూసే బదులు యేమైనా...

"ఏమీ పాదు చేయనా? బియ్యం ఇలాతే యేరి పెడ్తాను".

"సంబడమే" మళ్ళీ మూతి వంకర తిరిగి పోతుంది.

ఆ పదాల వుచ్చారణకూ మూతి వంకర తిరగడానికి దగ్గర సంబంధ మేమిటోనని యూళై యేళ్ళుగా రిసెర్చి చేస్తున్నాను.

జీవం లేని ఆ పార్కు నా జీవితంలో ఒక భాగం అయ్యింది. అందుకే మా ఆవిడకు అప్పుడప్పుడు అమాయ దానిపట్ల అప్పుడప్పుడు "దిక్కుమాలిన పార్కు. దిక్కుమాలిన అగడాలు"అని కిటికీ తలుపులు బంధిస్తుంది.

"నువ్వూ, నేనూ చూడక పోయినంత మాత్రానికే ఆ అగడాలన్నీ ఆగుతాయా?" అంటాన్నేను శాంతంగా.

"ముదనష్టపు గోల. మీరు చూడమాకండి".

"చూసినా ఆ వేషాలు వేర్పుకునే స్టేజి వెళ్ళిపోయింది" అంటాను.

ఆమె మర మరా చూస్తుంది.

కాని కదలదు.

కదిల్తే నేను మళ్ళీ కిటికీ తీసి కూర్చుంటానని కాపలా.

మనం కళ్ళు మూసుకుని బయట అరాచకాలు జరగడం లేదని భ్రమించి మూసుకోడం అర్థం లేదని ఎన్ని చెప్పినా ఆమె వినదు.

ఆ పార్కును మొదట్లో నేను ప్రకృతి పరిశీలనకు ఉపయోగించుకున్నాను. ఎత్తున అశోక చెట్లు, నిప్పుల నిడిగా పెరిగిన నీలగిరి వృక్షాలు, పొన్న చెట్లు, జాకా మల్లె తీగెలు, పూలు వూయాని క్రోటన్సు, చిన్నచిన్న

లిల్లీలు, పెద్దపెద్ద గులాబీలు... వొక్కటేమిటి? ఆ పార్కులో సమస్త వృక్ష సంపదా వుంది.

కాకపోతే నా కన్నింటి పేర్లూ తెలియవు.

ఆ కొమ్మలెక్కి యెక్కడో కనబడకుండా దాగిన కోయిలలు వసంత మాసంలో చేసే గానం వింటూ నాళ్ళు తెలియని స్థితికి చేరుకునే వాడిని.

"కావి!" అని వొకసారి నేను జవాబిచ్చాను.

ఆ కోయిల సైలెంట్ అయిపోయింది. దాంతో నేను రెచ్చిపోయి మళ్ళా మళ్ళా కూతవేశాను.

"ఇదయ్యా... వరస" అన్న మా ఆవిడ మాటలకు వెనక్కు చూశాను.

క్రింద నర్సింగ్ హోంలో రెండ్నులో వుండాల్సిన కొడుకూ, కోడలు మా గదిలో—

"ఏంట్రా?" అన్నాను మామూలుగా.

వాడేం చెప్పాడో ఈ కథకు అనవసరం.

ఆ తర్వాత మా ఆవిడ నా బుగ్గలు పొడిచి—

"హన్న... కోడలి ముందు ఆ కోతి చేష్టలేమిటి?" అంది.

"కోడలొస్తుందని నా కేం తెలుసు?" అన్నాను.

"తెలీకపోతే యెలా? అడవిలో లేం కదా" అంది.

ఆవిడంత కోపంగా వున్నప్పుడు అలా కోయిల్లా గానం చేయడంలో తప్పులేదని వాదించడం వివేక రహితమని వూరుకున్నాను.

నేను చిన్నప్పటి నుండీ అంతే. మనుష్యుల్తో కలయిక తక్కువ. కబుర్లు చెప్పడమూ తక్కువేమో. ఎంత సేపూ చెట్లెక్కడం, చిటారు కొమ్మన కూర్చొని మెడ పైకెత్తి అనంతంగా వ్యాపించిన అంబరం కేసి సంభ్రమంగా చూసే వాడ్ని. రోజుకొక్క అందంగా దర్శనమిచ్చే ఆకాశం యెప్పటికప్పుడు నూతనంగా అగుపించేది.

ముందు ప్రకృతినీ, వయసు పెరిగే కొద్దీ మనిషి ప్రవృత్తినీ పరిశీలించడమే నా ప్రధానలక్ష్యం అయ్యింది. అందువల్లనే సమస్త సౌందర్యాలనూ ఇముడ్చుకున్న ప్రకృతిని, ఆ ప్రకృతి నాడిలో బాహ్య ప్రపంచానికి కనబడకుండా తన ప్రవృత్తిని



## భర్తలకు కళ్ళెం

భార్యల్ని హింసించే వాళ్ళు అన్ని దేశాలలోనూ ఉన్నారనటానికి నిదర్శనం... ఈ మధ్యనే ఫిలిప్పీన్స్ దేశ ప్రభుత్వం ప్రకటించిన ఆదేశమే! ఫిలిప్పీన్స్ దేశంలో ఈ మధ్యకాలంలో భార్యల్ని వేధించే భర్తల సంఖ్య విపరీతంగా పెరిగిపోవటంతో... ప్రభుత్వం కల్పించుకోవలసి వచ్చింది! ఇకనుంచి ఆ దేశంలో ఏ భర్త అయినా సంవత్సరంలో రెండుసార్లు భార్యను కొట్టడం సంభవిస్తే... ఏడాది పాటు జైల్లో కూర్చోవటంతో బాటు 6,500 రూపాయల జరిమానా కూడా కట్టవలసి ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వును జారీచేసింది! అంటే ఫిలిప్పీన్స్ అసలు సిసలైన ఆడపడుచుల ప్రభుత్వమన్నమాట! షెహబాష్!!

జూపిటర్.

తృప్తి పరచుకునే మనిషినీ ఇముడ్చుకున్నా ఆ పార్కులో నాకు విడదీయలేని బంధం.

గున్న మామిడి చెట్టు వెనుక సూర్యోదయంలో నా దినచర్య ప్రారంభం అవుతుంది. అప్పుడది ప్రశాంతంగా అందాలకు నిలయంలా అగుపిస్తుంది. ఆ సమయంలో రద్దీకూడా వుండదు.

మా వీధిలో ఆ చివరింటి వారి కోడలు మాత్రం వాళ్ళ బాబును ప్రాంలో పడుకోబెట్టుకొని పార్కులోకి వచ్చి చుట్టూ త్రిప్పుతోంది. ఆ తల్లీ కొడుకూకాక ఆ రాత్రికి అక్కడే నిద్రపోయేవొక అడుక్కునేవాడు, వాడి పెళ్ళామో మరెవ రో వాడ్నే నమ్ముకున్న వొక ఆడది పంపులో నీళ్ళతో ముఖం కడుక్కుంటారు.

ఆ నీళ్ళకోసం కాకపోతే వాళ్ళంత త్వరగా నిద్రలేవరు. అంత ఖచ్చితంగా చెప్పడానికి నాక్కారణం వుంది. అలా ముఖాలు కడుక్కున్నాక ఇద్దరూ బయటకెళ్ళి ఇంత తెచ్చుకొని తిని నీళ్ళుత్రాగి మళ్ళీ చెట్టు నీడన వొరుగుతారు.

పాపం వాళ్ళుమాత్రం యేం చేస్తారు? రాత్రి పడుకునే సరికి పొంటి గంట అవుతుంది. ఎనిమిది తొమ్మిది గంటలకు నిద్రకు వుపక్రమించే నేను ప్రతి గంటకూ లేస్తూనే వుంటాను. లేచినప్పుడల్లా కిటికీ నుండి చూస్తాను.

అక్కడ కార్యక్రమాలు జోరుగా సాగుతూ వుంటాయి. ఒక్కొక్కసారి నాక్కూడా తిరిగి పడుకో బుద్ధి కాదు. అలానే కూర్చొని చూస్తుంటే మధ్యలో లేచిన మా ఆవిడ కసిరి "పడుకోండి" అంటుంది. అప్పటికి పడుకోని ఆవిడ నిద్రపోగానే లేవాలి అనుకుంటా కానీ నాకు తెలీయకుండానే నేనే ముందు నిద్ర కొరిగి పోతాను.

కొన్నిసార్లు పార్కులోకి చూస్తుంటే మూకలు చూస్తున్నట్లున్నా అప్పుడప్పుడూ సందడి వుండక పోదు. ఒకసారి పన్నెండుదాటాక యెవరో ఇద్దరు క్రొత్తవాళ్ళు పెద్దగా అరుచుకుంటూ కొట్లాటకు దిగేసరికి నేనే కాదు ఆ వీధి అంతా మేల్కొన్నది.

వాళ్ళమధ్య డైలాగ్స్ అస్పష్టంగా వున్నాయి. వాళ్ళ కంఠాలు తారాస్థాయిలో వున్నప్పటికీ మాకు కథ పూర్తిగా అర్థంకాలేదు.

ఒక్క నిమిషం రెండు నిమిషాలు ఆ దృశ్యాన్ని వినోదించి యెవరికి వాళ్ళు లైట్లు తీసి పడుకున్నారు. నాకు మాత్రం నిద్ర పట్టలేదు.

మనిషిలోని ఈ దెబ్బలాడే నైజాన్ని గూర్చిన యోచనలో రాత్రంతా జాగరణ చేశాను. అయినా నా వయసువారికి యథా వేళకు మెలకువ రాక మానదు.

బాత్రూంకెళ్ళి కిటికీలో నుండి చూసి ఆప్రతిభద్నుడయాను.

రాత్రి హోరాహోరీ యుద్ధం చేసిన ఇద్దరు వొకరి భుజం మీద మరొకరు చేతులేసుకొని వెళ్తూ కనిపించారు.

అప్పటినుండీ రాత్రిళ్ళు నిద్రకాని ఆలోచించడం మానేశాను. ఎలాగూ పగలంతా ఖాళీయే గదా. ఇట్లా అనూహ్యమైన సంఘటనలు ఆ పార్కులో

యెన్ని చూశావో.

కాలేజీ కుర్రాళ్ళు, గస్ మీట్సు బోయ్ కథలు, జూదం, పచ్చి వ్యభిచారం, బిజినెస్ వ్యవహారాలూ, డెస్పిటా సెటిల్‌మెంట్సు... యెన్నో... యెన్నిటికో అది ఆలయం.

రాళ్లనూ రప్పలనూ అందాల ముత్యాలను పగడాల రాశుల్ని దుమ్మును ధూళిని కుళ్ళు శవాలనూ తనలో కలుపుకొని పైకి కనబడకుండా గంభీరంగా అంతంలేని పయనాన్ని సాగించే సాగరంలా నిబ్బరంగా నిలిచిన ఆ పార్కు మనిషి వేదాంతాన్ని గుండెల్లో దాచుకుంది.

కన్న బిడ్డకు పాలు లేక అర్థరాత్రి ఆ మూల గుబురుగా పెరిగిన పొదలమాటున వ్యభిచారానికి సిద్ధమైన పడతిని చూసి యెత్తుగా పెరిగిన నీలగిరి వృక్షాలు కన్నీళ్ళు కార్చాయి.

ఎంతకూ రాని నేస్తంకోసం కళ్ళు కాయలుకాసేలా చూసి కళ్ళు దిసెళ్ళమండి కన్నీటిని నింపుకొని కనుమరుగై పోయిన కోమలికి జాలిగా వీడ్కోలు చెప్పాయి.

ఎన్నేళ్ళు గడచిపోయినా వుద్యోగం కొరకు నిస్పృహతో ఆకలితో తమ నీడన తుది శ్వాస తీసిన దౌర్భాగ్యుడికి జలజలా పుష్పాలను రాల్చి అంజలి ఘటించాయి.

ఇన్ని బాధల్ని ఆకతాయి పిల్లల ఆగడాలను ఆనందంతో తిలకించే అనుభూతుల్ని దాచుకున్న పార్కు ఆ రోజెందుకో విభిన్నంగా వుంది.

దాని వాలకం చూస్తుంటే—


ఏదో కష్టం వేసినట్లే అనిపించింది.

కిటికీ ఇంకా పూర్తిగా తెరచి చూశాను.

అదిగో అక్కడ

ఆ పొగడ చెట్టు క్రింద జరుగుతోంది కథ

నలుగురు... వయసుకు మాత్రం కుర్రవాళ్ళుకదా. జేబురుమాళ్ళు పరుచుకొని గుండ్రంగా కూర్చున్నారు.



వారిమధ్య ఇన్ని పల్లీకాయలు కాబోలు గుట్టగాపోసి వున్నాయి. అవి వలుచుకు తింటువ్నారు.

వారి ధోరణి చూడగా ఆ పల్లీకాయలు తివి వెళ్ళే వాళ్ళలా లేరు. ఎందుకైతేనేం మాంచి హుషారైన మూడ్లో వున్నారు. రోడ్ మీద వచ్చేపోయే వాహనాల చప్పుళ్ళతో వాళ్ళకబుర్లేం వినిపించడంలేదు. ఆ యినా నార్మల్ స్థాయిలో మాట్లాడుకుంటే యెప్పుడూ వినిపించవు.

ఆ కూర్చున్న వాళ్ళలో ఇద్దరు సుపరిచితులేమ. ఎప్పుడూ వచ్చేవాళ్ళే. తక్కిన ఇద్దర్నీ ఇప్పుడే చూడటం.

ఆ ఇద్దరూ యెప్పుడొచ్చినా యేంచేస్తారో అందరికీ తెలుసు. కాకపోతే నేమ కళ్ళతో చూస్తాను. అంతే తేడా.

"ఇక భోజనానికి లేంవడి" అంది మా ఆవిడ.

మాట్లాడకుండా లేచాను. నిజం చెప్పొద్దు, ఆ పిలుపు కోసమే కదా చూస్తోంది.

భోజనాల గదిలోకి వెళ్ళే సరికి మా అబ్బాయి, కోడలూ, మనవడూ కూడా వున్నారు. ఇలా అందరం వొకేసారి భోజనం చేయడం చాలా అరుదు. అలా కూర్చున్నప్పుడు గంటలు క్షణాల్లా దొర్లిపోతాయి.

"ఏమ్మా పేషెంట్లూ లేరా?" అన్నాను కోడలితో.

పళ్ళెంలో అన్నం వడ్డిస్తోన్నామె నా వైపుకు తిరిగి— "ముఖ్యమైన కేసులన్నీ చూశాను. మామూలివి డాక్టర్ సౌభాగ్య చూస్తోంది" అంది.

తర్వాత మా టాపిక్ పేషెంట్ల మీదకు, వారి తత్వాల మీదకూ మళ్ళింది. ఎక్కువగా కొడుకూ కోడలూ మాట్లాడుతున్నారు. నేను చాలా ఇంట్రెస్టింగా విన్నాను.

మా గదిలోకి వెళ్ళేసరికి పదివ్నర అయ్యింది.

"ఇక పడుకోండి నాన్న. మీకు చాలా ఆలశ్యమైంది" అన్నాడు అబ్బాయి.

అవునంటూ లేచాను.

మా ఆవిడ మాత్రం "ఆ గదిలో చేరి చేసేది యేముంది? పార్కులోకి ఆ

ముసలమ్మల కేసి చూడటం తప్ప"అంది.

నా క్కోపం వచ్చినా దిగ్ర మింగుకున్నాను.

మా గదిలోకి వచ్చి లైటేస్తుంటే ఆవిడ అంగీకరించలేదు. "లైట్లు వెలుగుతుంటే నాకు వి్రదరాదు" అంది.

నేను ఆర్పేశాను.

అన్నం తినగానే నా కెప్పుడూ వి్రదరాదు. ఈజీ ఛెయిర్ సిటవుట్ లోకి తీసుకెళ్ళి వేసుకున్నాను. అక్కడినుండి నా స్నేహితురాలు నాకు నిరాటంకంగా కనుపిస్తుంది. రాత్రి కావడం చేత రోడ్డు మీద సంచారమూ, పార్కులోని సందడీ తగ్గిపోయాయి. ఇక నేను విస్సంకోచంగా ఆ సిటవుట్ లో కుర్చీని తాపీగా చూసుకోచ్చును.

చల్లగాలి మెల్లగా వచ్చి చిన్నగా యెద గోడల్ని తడుతోంది. దూరంనుండీ రాత్రి రాని పరిమళం వయ్యారంగా పయనించి వ

స్తోంది. పట్టణం కావడం చేత అగందరూ కిటికీలూ, తలుపులూ బిగించి కూర్చున్నారు. ఆ గాలీ ఆ సువాసనా యెటు వెళ్ళాలో తోచక నా చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

ఇంటి ముందున్న సన్నజాజి తీగె మీద విరగబూసిన పువ్వులు నక్షత్ర కాంతిలో నూతన అందాలను విరజిమ్ముతున్నాయి.

వాటిని ఆస్వాదించిన మనసు మత్తెక్కిపోయింది.

ఆ మత్తులో ఆ మగతలో నేనుండగా హఠాత్తుగా భంగం కలిగింది.

త్రుళ్ళి పడ్డాను.

పొగడ చెట్టు క్రింద గ్యాంగు.

పూనకం వచ్చినట్లు చప్పట్లు కొట్టి కేకలు వేస్తున్నారు. ఆ పూనకం యెందుకో నాకు తెలుసు. తెలియని వాళ్ళెవరైనా వుంటే వాళ్ళ చుట్టూ ఇష్టమొచ్చిన రీతిలో పడి పొర్లుతూన్న ఖాళీ సీసాల్ని అడిగితే చెప్తాయి.

నేనెప్పుడూ చూసే ఇద్దర్లో ఒకతని పేరు జయరాం, రెండో అతడెవరో నాకు తెలియదు. జయరాంతో వచ్చిన అతనికి కంపెనీ ఇస్తూ వుంటాడు.

జయరాం మలేరియా డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు. అతని భార్య యేదో షారూంలో టైపిస్టుగా చేస్తోంది. అతని కొచ్చే జీతం యేం చేస్తాడోగానీ ఇంతవరకు వొక్కసారైనా ఇంటికి రాలేదని అతని భార్య సుజాత మొత్తుకుంటుంది.

మా కోడలూ సుజాత నొకే వూరి వాళ్ళు. చిన్నప్పటి పరిచయాన్ని సుజాత ఈ మహానగరం వచ్చాక వృద్ధి చేసుకుంది. మా కోడలు తనకొచ్చిన శాంపిల్సు, టానిక్కు వాళ్ళకు ఇస్తూ ఉంటుంది.

ఈ జయరాం మొదటి వారంలో యెప్పుడూ పార్కులో కనుపించడు. రెండవ వారం పార్కులో కనుపించేవాడు. మూడో వారం అదీ లేదు. నాలుగో వారం అతని విషయం నేను మర్చిపోతాను.

ఈ భేదాలేమిటో నిర్ధారించుకోవాలని—

"అతడు మొదటి వారమంతా యెక్కడుంటాడు?" అన్నాను కోడలితో.

"బార్సుకు వెళ్తాడు" అందామె చాలా క్యాజువల్ గా.

"మొదటివారం జేబులు గలగలాడతాయిగా మరి" అందామె



## వైద్యం

డాక్టర్ కైలాసం దగ్గరికొచ్చాడు వీరేశం.

"ఊ. చెప్పండి ఏం బాధో" అడిగాడు డాక్టర్ కైలాసం.

"బ్రతకడమే బాధ. చచ్చిపోవాలని ఎన్నో విధాల ప్రయత్నించాను. లాభం లేకపోయింది. ఆఖరి ప్రయత్నంగా మీ చేత వైద్యం చేయించుకుందామని వచ్చాను" చెప్పాడు వీరేశం.

—ఈమని శ్రీనివాస్ (వినుకొండ)

అత్తగారు.

జీతాలు తీసుకున్నాక ఖర్చు యెక్కువైనా పర్వాలేదని బార్సుకు వెళ్తారు. బాగానే వుంది. రెండో వారం పొదుపు చేయుమద్దేశ్యంతో బాటిల్సు దుకాణంలో తెచ్చుకొని పార్కులో పంచుకుంటారు. మూడో వారం కల్లు దుకాణాలను పోషిస్తారు. పోతే వాళ్లో వారం అప్పుదొరికిన మేర బ్రతుకుతారు.

ఇంతకన్నా నికృష్టమైన జీవితాలుంటాయంటే నేను వొప్పుకోను. ఇలాటి వారివల్ల వారి ఆప్తులకు కష్టాలు, నష్టాలే యెక్కువ.

ఇలా కన్న పిల్లలు భవిష్యత్తుకు అడుగడుగునా ఆటంకంగా నిలిచే తుమ్ముల్ని వురి తీయాలన్నది నాలో స్థిరపడిపోయిన అభిప్రాయం.

ఇలాటి వాళ్ళ కుటుంబ చరిత్రలు నా అభిప్రాయాన్ని యెప్పటికప్పుడు బలపరుస్తున్నాయి.

సుజాత యెప్పుడొచ్చినా కన్నీళ్ళు పెట్టు కోకుండా ఇంత వరకూ వెళ్ళలేదు. కనీసం తన జీతం అయినా పూర్తిగా తనకు దక్కనిస్తే చాలుననీ మొత్తుకుంటుంది. అదీ లేదు. ఆమె జీతానికి సరిపడా అప్పుల వాళ్ళను ఇంటి మీదకు తోల్తాడట.

"ఇదంతా తినడానికేనా? అంత తాగి బ్రతకడానికేనా?" అంది మా ఆవిడోసారి.

పాపం ఆ అమ్మాయికి యేడుపొచ్చినా నవ్వాలనే ప్రయత్నించింది.

"రేసులూ, పేకాట యెవరాడతారు?" అని ప్రశ్నించింది.

"వాటిలో యెప్పుడు పోవడమేనా? రావా?"

"అలాంటి వాళ్ళకు వచ్చినా మాకేం వుపయోగం వుండదు. బార్ బిల్లులకూ, మళ్ళీ పందేలు కాచుకోవడానికి వుంటాయి."

ఆ అమ్మాయి చెప్పకుండా మిగిల్చింది నాకు అర్థమైంది. వీళ్ళ దగ్గర యెంత డబ్బున్నా బార్ అండ్ రెస్టారెంటులూ, జూదగృహాలు పోషింపబడ్డాయే తప్ప కన్న బిడ్డ వొంటి మీదకు కొత్త చొక్కాకానీ, పొయ్యిమీదకు బియ్యంగానీ పొయ్యి కిందకు నిప్పుగాని రావు.

పహాయ పడకపోయాక ఉత్త సానుభూతి మాటలెందుకు? నా హృదయ భారాన్ని ఆ అమ్మాయికి తెలియనీయలేదు.

మళ్ళీ పార్కులోకి చూశాను.

గట్టిగా చప్పట్లు కొట్టుకొని 'హో' అని గట్టిగా అరిచారు.

మళ్ళా యేమో చెప్పుకున్నారు.

స్పష్టంగా చెవికి సోకకపోయినా బూతు జోకులని అర్థమౌతుంది.

శరీరంలో రక్తం కాక కాకరకాయ రసం ప్రవహిస్తున్నట్లు అయిపోయింది . . అక్కడ వుండలేక పోయాను. లోపలికెళ్ళి గది తలుపుల్తోపాటు కిటికీ తలుపులూ వేసేశాను.

చల్లగాలి రాకపోయినా ఫర్వాలేదు.

ఆ తుమ్ములునిడిచిన గాలి నాదాకా చేరకుండావుంటే చాలు.

ఫాన్ స్పీడ్ పెంచి నా పక్క మీద వాలాను. వెంటనే నిద్ర పట్టింది.

ఆ రోజు యెప్పటిలానే తెల్లారింది.

చల్లని వేళ పనిలోకి జొరబడిన సూర్యుడు "ఇంకెంతసేపు?" అని నిద్ర లేపేటప్పుడు మెలకువ వొచ్చింది.

"అర్ధరాత్రిళ్ళు వరకూ నిద్రకాచి పడే పాటేమిటి? ముఖం చూసుకోండి యెలా పీక్కుపోయిందో" అంది ఆవిడ కాఫీ త్రాగుతుంటే.

నేనేం అనలేదు.

పొగలు చిమ్ముతున్న కప్పు పట్టుకొని కిటికీ దగ్గరకు వెళ్ళాను.

రోజూ ఆ పాటికి విస్సాగాడు ఖాళీ సీసాలను యేరుకొని వస్తాడు. వాడొస్తాడేమోనని చూస్తున్నాను.

రాత్రి హఠాత్తుగా ముందు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా వర్షం కురిసినట్లుంది. చెట్లు చలికి వణుకుతున్నాయి.

ప్రపంచంలోని పాపమంతా ప్రక్షాళనమైనట్లు ఎటుచూసినా స్వచ్ఛంగా వుంది. రోడ్డు ప్రక్కన వర్షపు నీరు కాలువలుగా ప్రవహిస్తోంది. కప్పలు వుండీ వుండీ అరుస్తున్నాయి.

"ఆ కిటికీ మూయండి... చలిగా వుంది" అందావిడ.

నేను కిటికీ మూసి సిటవుట్‌లోకి వెళ్ళాను.

వాతావరణంలోని మార్పువల్ల కాబోలు విస్సా ఇంకా రాలేదు. అడుక్కుతినే వాళ్ళు రాత్రి యెక్కడ పడుకుని వుంటారా అని ఆత్రంగా ఆ పార్కును గాలించసాగాయి నా కళ్ళు.

ఓ పది సంవత్సరాల పిల్లాడు మెల్లగా నడుస్తూ చెట్ల క్రింద పొదల మాటున వెతుకుతున్నాడు. అలా వెదుకుతూ వచ్చి పొగడ చెట్టుకింద ఆగిపోయాడు. అటూఇటూ చూశాడు వొకసారి. తర్వాత గబగబా అక్కడ పడివున్న ఖాళీ బీరు బాటిల్సును చేతికున్న సంచీలో వేసుకున్నాడు.

ఒకటి రెండు మూడు యెనిమిదున్నాయి మొత్తం. వాటిని తీసుకెళ్లి అమ్ముకుంటాడు. వాడి వాలకం చూస్తే బిజినెస్‌లోకి ఇవ్వాళే దిగినట్లున్నాడు.

## టెలీసీత



ఈ మధ్య బొంబాయిలో ఓ అందాల యువతి తన సరికొత్త వారియట్ కారును జోరుగా నడుపుకొంటూ వెడ్తోంది. అయితే ఆమె ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిందని గుర్తించిన ఓ ట్రాఫిక్ ఆఫీసర్... కారును ఆపి చలాన్ చెల్లించమంటూ డ్రైవింగ్ లైసెన్స్‌ను చూపమన్నాడట! అంతే... షాక్ కొట్టినట్లయింది... ట్రాఫిక్ ఆఫీసర్ గారికి... ఆమె ఎవరో కాదు! సాక్షాత్... టెలివిజన్ సీత దీపిక! తాను చేసిన తప్పును ఒప్పుకొంటూ చలాన్ కడతానందట దీపిక! "అమ్మమ్మ... సీతాదేవిని నేను శిక్షించడమా... అంతటి పని నేను చేయలేను మీ ఆటోగ్రాఫ్ నాకు ఇచ్చేసి... వెళ్లండి" అంటూ సాగనంపాడామెను! శుభం!

జూపిటర్

బిక్కు బిక్కుమంటూ దొంగచూపులు చూస్తున్నాడు.

నాకు జాలేసింది. చదువుకునే పిల్లవాడిలా వున్నాడు కానీ దారిద్ర్యరేఖ అతని ముఖాన స్పష్టంగా తారట్లాడుతోంది.

సంచిలో పేపర్లు వేసుకున్నాక యే మాత్రం జాగుచేయకుండా గబగబా రెండో గేటునుండి వెళ్ళిపోయాడు. అంటే వాడికి విష్ణూ మొదటిగేటునుండి వస్తాడని తెలుసు. వాడొస్తే వీడ్ని బ్రతకనివ్వడు.

వాళ్ళ అంతరంగపు పొరల్లో క్రొత్త చట్టాల పుటలు రెపరెపలాడ్తుంటాయి. ఆ పార్కు విష్ణుసామ్రాజ్యం. అక్కడి లాభ నష్టాలు వాడివి. ఎవరైనా జొరబడితే శిక్షార్హులు.

ఈ చిన్న వాడికి ఆ మాత్రం తెలిసినట్లే వుంది. అందుకే దొంగలా జారుకున్నాడు. వాడెళ్ళిన కొద్ది సేపటికి విష్ణూగాడొచ్చాడు.

ఖాళీగా ఉన్న పార్కునుచూసి విస్తుబోయాడు. తలెత్తి నన్ను చూశాడు. అతని ప్రశ్నకు జవాబుతెలిపే నేను అమాయకంగా చూశాను. వాడు బూతులు తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం అందరం టీ త్రాగుతున్నాం అబ్బాయి మాత్రం లేడు. 'టీ' కోడలు చేస్తే చాలా బాగుంటుంది.

మధ్యలో ఫోన్ వచ్చింది. క్రింద నుండీ మా వాడు అర్జెంటుగా రమ్మని కోడలికి ఫోన్ చేశాడు.

టీ త్రాగడం పూర్తిచేసేలోగా చెప్పింది. సుజాత కొడుక్కి ఫ్రాక్చర్ అయ్యిందట. బాగా దెబ్బలు కూడా తగిలాయట. వెంటనే అటెండ్ అవ్వాలి.

"ఎలా?" అన్నాను.

"వాళ్ళ నాన్న కొట్టాడట"

"అంత తీవ్రంగానా?" నమ్మలేక పోయాను.

"కొడ్తుంటే పడటంవల్ల ఫ్రాక్చర్ అయ్యిందట" కోడలు ఖాళీకప్పు వదిలేసి వెళ్ళింది హడావుడిగా వెనుకే నేను మా ఆవిడా.

సుజాత కర్చీఫ్‌తో కళ్ళుతుడుచుకుంటూ రోదిస్తోంది. కోడలు థియేటర్‌లో వుంది.

"అంత కోపం యెందుకొచ్చింది? ఏం చేశాడువాడు?" అంది మా ఆవిడ.

"వారం రోజులనుండి యేడుస్తున్నాడు. ఇంగ్లీషు టెక్ట్స్ బుక్ లేకపోతే రానివ్వ నందిట టీచర్."

నాకు కొడుక్కి పుస్తకాలు సకాలంలో కొనివ్వలేని ఆ తల్లి పట్ల జాలి కలిగింది. "రాత్రంతా యేడ్చి యేడ్చి పడుకున్నాడు. ఇవాళ యెలాగో టెక్ట్స్ సంపాదించాడు. ఇక్కడిదిరా అంటే కొనుక్కున్నాను అన్నాడు. డబ్బెక్కడిది అంటే నోరువిప్పడు. ఆయనకి కోపంవచ్చి..." ఇంక చెప్పలేక పోయింది.

సుజాతను చూసి మా ఆవిడ కళ్ళొత్తుకుంది. థియేటర్‌లో నుండి పిల్లవాడు బయటకొచ్చే వరకు మేం అక్కడే వున్నాం.

శరీరంమీద చాలా భాగం డ్రెస్సింగ్ చేయబడి. కాలి చివరి నుండి మోకాలి పైవ రకూ బాండేజ్‌తో సుజాత కొడుకు

డ్రైవర్ మీదవచ్చాడు. వాడ్నలా చూడగానే ఆ తల్లి బావురుమంది. మా ఆవిడ వోదార్చుతోంది.

మేము దగ్గరకు వెళ్ళి చూసి నిశేష్టుడ్నయ్యాను.

ఈసారి నా కంటనీరు నా మాట వినలేదు. డ్రైవర్ మీద స్పృహలేని స్థితిలో అచేతనంగా పడివున్నది ప్రొద్దున ఖాళీసీసాలు యేరుకు వెళ్ళిన పిల్లవాడు.

నా గుండె లయబద్ధంగా దుఃఖించసాగింది.

ఆ తరువాత నన్ను ఆ పిటువుట్‌లోకానీ నా గదిలో కిటికీలు తెరవగా గానీ చూసినవారు లేరు. *

